తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
03 ఏప్రిల్ 2026
సంపుటి 03
సంచిక 175
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

## భూభారతి పోర్టల్‌తో భూమి సేవలకు కొత్త దిశ

- 45 రోజుల తర్వాత జిల్లాకో మండలంలో అమలు
- ప్రతి సర్వే నంబర్‌కు భూధార్ కేటాయింపు
- సాదాబైనామాలకు త్వరిత పరిష్కారం లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



రంగారెడ్డి, ఏప్రిల్ 2 (తరంగాలు ప్రతినిధి):రాష్ట్రంలో భూమి, సర్వే, రిజిస్ట్రేషన్ సేవలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను 45 రోజుల పాటు పరిశీలించి, అవసరమైన మార్పులు చేసి జిల్లాకో మండలంలో అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి

మిగతా 2వ పేజిలో..

## ప్రజల ఆకాంక్షలే ప్రభుత్వానికి మార్గదర్శకం

- ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం
- 99 రోజుల కార్యాచరణతో గ్రామస్థాయి సమస్యల పరిష్కారం
- సంక్షేమం--అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబాటు
- తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యంతో ముందుకు



హైదరాబాద్, ఏప్రిల్ 2 (తరంగాలు ప్రతినిధి): ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు కొనసాగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి


మిగతా 2వ పేజిలో..

# నిత్యావసర ధరల మంట

- మధ్యతరగతి గుండెల్లో గుబులు
- వంటగ్యాస్, పెట్రోల్ ధరల సెగ
- రవాణా ఛార్జీల పెరుగుదలతో పైపైకి కూరగాయల ధరలు
- సామాన్యుడి నెలవారీ బడ్జెట్ తలకిందులు



?డెస్క్, ఏప్రిల్ 02 (తరంగాలు ప్రతినిధి): దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలు అతలాకుతలమవుతున్నాయి. ముఖ్యంగా ఏప్రిల్ నెల ప్రారంభం నుండే ధరల మంట మొదలైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు పెరగడం, పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోంది. హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో పెట్రోల్ ధర లీటరుకు రూ.107 దాటగా, డీజిల్ ధర కూడా రూ.96 మార్కును సమీపించింది. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం నేరుగా నిత్యావసర వస్తువుల సరఫరాపై పడి, మార్కెట్‌లో ప్రతి వస్తువు ధర రెట్టింపు కావడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. వంటగ్యాస్ సిలిండర్ ధరలు కూడా సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో డొమెస్టిక్ ఎల్‌పీజీ (14.2 కిలోల) సిలిండర్ ధర సుమారు రూ.965కి చేరుకుంది. గత మార్చి నెలలో జరిగిన పెంపు తర్వాత ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ, వెయ్యి రూపాయలకు దగ్గరగా ఉండటం పేద కుటుంబాలకు పెను భారంగా మారింది. మరోవైపు కమర్షియల్ సిలిండర్ల ధరలు ఏప్రిల్ 1న భారీగా



## 'ఆపరేషన్ సిందూర్' ఇంకా పూర్తి కాలేదు

- పాకిస్తాన్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక
- దుస్సాహసానికి పాల్పడితే గట్టి సమాధానం
- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో భారత్‌పై కుట్రలు చేస్తే సహించేది లేదని వెల్లడి
- పహల్గాం దాడికి ప్రతిగా భారత్ నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందని స్పష్టం

మిగతా 2వ పేజిలో..

## లొంగేవరకు యుద్ధం కొనసాగుతుంది

అమెరికా వ్యాఖ్యలకు ఇరాన్ కౌంటర్

2వ పేజిలో..



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం

- పేదల సంక్షేమమే లక్ష్యమన్న మంత్రి దామోదర్
- ఆందోల్ మండలంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' గ్రామసభ
- మహిళా సంఘాలకు రూ. 3.50 కోట్ల రుణాలు, వడ్డీ సబ్సిడీ అందజేత
- అల్మాయిపేట కొత్త కాలనీకి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని హామీ

2వ పేజిలో..

### గ్రూప్-1 నియామకాలకు
## గ్రీన్ సిగ్నల్

- సుప్రీంకోర్టు పిటిషన్లను కొట్టివేత
- హైకోర్టు ఉత్తర్వులకు మద్దతు
- అభ్యర్థులపై ఆరోపణలకు చెక్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (తరంగాలు ప్రతినిధి): టీజీపీఎస్సీ నిర్వహించిన 563 గ్రూప్-1 పోస్టుల నియామకాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో నియామక ప్రక్రియకు సంబంధించిన అనిశ్చితి తొలగిపోయి, అభ్యర్థులకు ఊరట లభించింది. ఈ తీర్పుతో నియామక ప్రక్రియ చట్టబద్ధతను మరోసారి ధృవీకరించినట్లు అయింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు సమర్థించింది. హైకోర్టు నిర్ణయం సరైనదేనని స్పష్టం చేస్తూ, పిటిషనర్ల వాదనలను

మిగతా 2వ పేజిలో..

### విద్యార్థులకు అత్యుత్తమ సదుపాయాలు
## కల్పించేలా నిర్మాణాలు ఉండాలి

- ఫ్యూచర్ సిటీ నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుల పురోగతిపై పరిశీలన
- ఎఫ్‌సీడీఏ కార్యాలయ నిర్మాణాలపై సూచనలు
- స్కిల్స్ యూనివర్సిటీ పనులను వేగవంతం చేయాలని ఆదేశాలు



హైదరాబాద్, ఏప్రిల్ 2 (తరంగాలు ప్రతినిధి):విద్యార్థులకు అత్యుత్తమ సదుపాయాలు కల్పించేలా నిర్మాణాలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవనాల నిర్మాణ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ అథారిటీ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి, భవనాల డిజైన్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆధునిక సదుపాయాలతో నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు.



యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించిన భవన సముదాయాలను కూడా పరిశీలించారు. పనులు నిర్దిష్ట గడువులో పూర్తయ్యేలా వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి కీలకమని ముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించాలని

మిగతా 2వ పేజిలో..

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
శుక్రవారం, 03 ఏప్రిల్, 2026
GENERAL NEWS


## నిత్యావసర ధరల మంట

➢ మొదటి పేజీ తరువాయి

పెరగడంతో హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో తినుబండారాల ధరలు కూడా అమాంతం పెరిగాయి. దీనివల్ల మధ్యతరగతి ప్రజలు బయట భోజనం చేయాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. వంటింటి బడ్జెట్ అదుపు తప్పడంతో గృహిణులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక కూరగాయలు, పప్పు దినుసుల ధరల గురించి చెప్పనవసరం లేదు. రవాణా ఖర్చులు పెరగడంతో మార్కెట్‌కు వచ్చే సరుకులపై అదనపు భారం పడుతోంది. టమోటా, పచ్చిమిర్చి వంటి నిత్యావసర కూరగాయల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉన్నాయి. రిటైల్ మార్కెట్‌లో కిలో పప్పుల ధరలు కూడా భారీగా పెరిగాయి. వేసవి కాలం కావడంతో నీటి ఎద్దడి, పంట దిగుబడి తగ్గడం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి. ఆదాయం పెరగకపోయినా, ఖర్చులు మాత్రం రోజురోజుకూ పెరుగుతుండటంతో నెల గడవడం గగనమవుతోందని కూలీలు, చిరుద్యోగులు వాపోతున్నారు. ఆర్థిక నిపుణుల విశ్లేషణ ప్రకారం, దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం మళ్ళీ పెరుగుదల బాట పట్టింది. ఫిబ్రవరి, మార్చి నెలల్లో నమోదైన గణాంకాలు సామాన్యుడి కొనుగోలు శక్తి తగ్గుతున్నట్లు సూచిస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కానుండటంతో స్కూల్ ఫీజులు, పుస్తకాలు మరియు రవాణా ఛార్జీల భయం తల్లిదండ్రులను వెంటాడుతోంది. పండుగలు, శుభకార్యాల సీజన్ కావడంతో ఖర్చులు మరింత పెరిగే అవకాశం ఉందని, పొదుపు చేసుకున్న డబ్బు కూడా ప్రస్తుత అవసరాలకే సరిపోవడం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకుని ధరలను అదుపు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ధరల అదుపునకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. పెట్రోల్, డీజిల్‌పై పన్నులను తగ్గించడం ద్వారా రవాణా వ్యయాన్ని తగ్గించాలని, తద్వారా నిత్యావసరాల ధరలను నియంత్రించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించే దళారులపై నిఘా ఉంచాలని, రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకే వస్తువులు అందేలా చూడాలని కోరుతున్నారు. సామాన్యుడి పళ్లెంలో ఆహారం భారంగా మారకుండా చూడాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉందని, అప్పుడే సామాజికంగా ఆర్థిక భద్రత సాధ్యమవుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం



సంగారెడ్డి, ఏప్రిల్ 2(తరంగాలు ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో గురువారం నిర్వహించిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' గ్రామసభలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ గీతంతో ప్రారంభమైన ఈ సభలో మంత్రి ముగ్గురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పేదల అభ్యున్నతే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఉచిత విద్యుత్ మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన భరోసా ఇచ్చారు.

మహిళా సాధికారత మరియు ఆరోగ్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి దామోదర్ పేర్కొన్నారు. గ్రామంలోని 28 స్వయం సహాయక సంఘాలకు రూ. 3.50 కోట్ల రుణాలు అందించడంతో పాటు, రూ. 2.50 లక్షల వడ్డీ సబ్సిడీని కూడా విడుదల చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో మహిళలకు 30 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అల్మాయిపేటలోని సర్వే నంబర్ 513లో కొత్త కాలనీ ఏర్పాటుకు ప్రజలు ముందుకు వస్తే, అక్కడ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ మరియు నీటి ట్యాంక్ వంటి అన్ని మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసం నిధుల మంజూరుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. హైవే నుండి అల్మాయిపేట--కొన్యాల వరకు బీటీ రహదారి నిర్మాణంతో పాటు, గ్రామంలో అండర్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల పనులను వెంటనే చేపడతామని వెల్లడించారు. గతంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలని, అవసరమైతే తాను వ్యక్తిగతంగా కూడా సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు. అలాగే, పేదలకు చెందిన 40 ఎకరాల అసైన్డ్ భూమి తప్పుగా రిజిస్ట్రేషన్ అయిన ఉదంతంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే ఆ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి అసలు లబ్ధిదారులకు భూమిని అప్పగించాలని ఆర్డీవోను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, రాబోయే రెండు నెలల్లో 10 శాఖల ద్వారా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద జిల్లాలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని, త్వరలోనే పాఠశాల పిల్లలకు రాగి జావాతో బ్రేక్‌ఫాస్ట్ మరియు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, స్థానిక సర్పంచ్, వివిధ శాఖల అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. మంత్రి స్వయంగా ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం మరియు సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడం పట్ల అల్మాయిపేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రూప్-1 నియామకాలకు గ్రీన్ సిగ్నల్

కోర్టు తిరస్కరించింది. దీంతో ఇప్పటికే చేపట్టిన నియామక ప్రక్రియకు పూర్తి స్థాయి మద్దతు లభించింది. గ్రూప్–1 నియామకాలపై వచ్చిన ఆరోపణలు, వివాదాల నేపథ్యంలో ఈ తీర్పు కీలకంగా మారింది. అభ్యర్థులపై చేసిన ఆరోపణలకు న్యాయస్థానం స్పష్టమైన సమాధానం ఇచ్చినట్లయింది. దీనివల్ల అభ్యర్థులపై ఉన్న అనుమానాలకు తెరపడింది. ఈ తీర్పుతో నియామకాలకు సంబంధించిన అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. త్వరలో నియామక ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. అభ్యర్థులు తమ నియామకాల కోసం ఎదురుచూస్తున్నారు.

ఇప్పటికే ఈ అంశంపై వివిధ స్థాయిల్లో చర్చలు జరిగినప్పటికీ, సుప్రీంకోర్టు తుది తీర్పు ఇచ్చుడంతో వివాదానికి ముగింపు పలికింది. న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడినట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ తీర్పు ద్వారా అభ్యర్థులపై తప్పుడు ఆరోపణలు చేసిన వారికి గట్టి సందేశం వెళ్లింది. న్యాయపరంగా నిజం నిలిచిందని, అర్హులైన వారికి న్యాయం జరిగినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## విద్యార్థులకు అత్యుత్తమ సదుపాయాలు కల్పించేలా నిర్మాణాలు ఉండాలి

సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలని అన్నారు.

ముఖ్యమంత్రి వెంట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, స్కిల్స్ యూనివర్సిటీ వైస్ చాన్సెలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టుల అమలు వేగవంతం చేయాలని, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ ద్వారా తెలంగాణను అభివృద్ధిలో ముందంజలో నిలపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

## ప్రజల ఆకాంక్షలే ప్రభుత్వానికి మార్గదర్శకం

➢ మొదటి పేజీ తరువాయి

ఎ. రేవంత్ రెడ్డి ప్రజలకు ప్రత్యేక సందేశం అందించారు. ప్రజల ఆకాంక్షలే ప్రభుత్వానికి మార్గదర్శకమని, సేవాభావంతో పాలన కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యాయని, ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమంలో ఎటువంటి రాజీ పడకుండా పనిచేస్తున్నామని తెలిపారు. గత పాలనలో జరిగిన లోపాలను సరిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని అన్నారు. ప్రజల మద్దతుతో జరిగిన ఉప ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో విజయాలు సాధించామని తెలిపారు. ఈ ఫలితాలు ప్రభుత్వంపై బాధ్యతను మరింత పెంచాయని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

"ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని మార్చి 6 నుంచి ప్రారంభించి 99 రోజుల పాటు ఉద్యమంలా నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్యక్రమం సాగుతోందని వివరించారు. మహాలక్ష్మి ఉచిత బస్సు, ?500 గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. "తెలంగాణ రైజింగ్--2047" విజన్‌తో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు కలిసి దేశానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యాచరణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు.

## 'ఆపరేషన్ సిందూర్' ఇంకా పూర్తి కాలేదు

కేరళ, ఏప్రిల్ 2 (తరంగాలు ప్రతినిధి): భారత్‌పై నిరంతరం కుట్రలకు తెరతీసే పాకిస్తాన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. కేరళలో జరిగిన 'సైనిక్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఇరాన్ యుద్ధం నెలకొన్న ప్రస్తుత అంతర్జాతీయ సంక్షోభ పరిస్థితులను ఆసరాగా చేసుకుని పాకిస్తాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ఇండియా కఠినంగా స్పందిస్తుందని స్పష్టం చేశారు. సరిహద్దుల్లో పాక్ ఎలాంటి కుట్రలకు తెరతీసినా, భారత్ నిర్ణయాత్మక చర్యలకు దిగుతుందని ఆయన హెచ్చరించారు. పొరుగు దేశం తన వక్రబుద్ధిని మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన ఉగ్రదాడులను ప్రస్తావిస్తూ, పాకిస్తాన్‌కు భారత్ ఇచ్చిన ధీటైన సమాధానాలను మంత్రి గుర్తుచేశారు. యూరి దాడి తర్వాత సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా ఘటన తర్వాత వైమానిక దాడుల ద్వారా పాక్‌కు బుద్ధి చెప్పామని పేర్కొన్నారు. ముఖ్యంగా గతేడాది ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ, ఆ ఘటన తర్వాత చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఇంకా పూర్తి కాలేదని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. పహల్గాం దాడిలో 25 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. పాక్ ప్రతి దాడికీ భారత్ నుంచి గట్టి ప్రతిఘటన ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. పాకిస్తాన్ ఏదైనా కొత్త కుట్రకు ప్లాన్ చేస్తోందన్న నిఘా వర్గాల సమాచారం నేపథ్యంలోనే రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పాక్ ఎలాంటి ప్రయత్నం చేస్తోందనే దానిపై ఆయన పూర్తి స్పష్టత ఇవ్వనప్పటికీ, భారత్ మాత్రం సర్వసద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ఇటీవల ఢిల్లీలో పట్టుబడిన పాకిస్తానీయులను అడ్డుపెట్టుకుని ఇండియా ఏదో ఆపరేషన్ ప్లాన్ చేస్తోందని పాక్ మీడియా చేస్తున్న ఆరోపణలను భారత్ కొట్టిపారేసింది. ఆధారాలు లేని ఆరోపణలు చేయడం పాక్‌కు అలవాటుగా మారిందని, అయితే క్షేత్రస్థాయిలో భారత్ తన భద్రతను మరింత కట్టుదిట్టం చేసిందని రక్షణ మంత్రి వివరించారు. భారత సైన్యం యొక్క శౌర్యం, త్యాగాలను కొనియాడుతూ సైనికులకు అండగా ఉంటామని రాజ్‌నాథ్ సింగ్ భరోసా ఇచ్చారు. సరిహద్దు వెంబడి నిఘాను పెంచామని, సాంకేతిక పరిజ్ఞానంతో ఉగ్రవాద మూలాలను అణచివేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ వేదికలపై పాకిస్తాన్ ఏకాకి అవుతున్నా, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానడం లేదని ఆయన విమర్శించారు. భారత సార్వభౌమాధికారానికి భంగం కలిగించే ఏ ప్రయత్నాన్నైనా తిప్పికొడతామని, ఇరాన్ యుద్ధం వంటి పరిస్థితులను అడ్డం పెట్టుకుని పాక్ చేసే ఏ చిన్న పొరపాటైనా ఆ దేశానికి కోలుకోలేని దెబ్బ అవుతుందని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు.

## భూభారతి పోర్టల్‌తో భూమి సేవలకు కొత్త దిశ

➢ మొదటి పేజీ తరువాయి

పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మితాయిపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆయన ఈ పోర్టల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామని తెలిపారు. ఆమనగల్‌తో పాటు ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కొస్గి మండలాల్లో ఈ పోర్టల్‌ను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ద్వారా ప్రజలు ఎటువంటి కార్యాలయాలకు వెళ్లకుండా తమ స్మార్ట్ ఫోన్ ద్వారానే అన్ని సేవలను పొందవచ్చని మంత్రి తెలిపారు. భూమికి సంబంధించిన రికార్డులు, నమోదు, సర్వే వివరాలు ఒకే వేదికలో అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ విధానం ద్వారా పారదర్శకత పెరుగుతుందని, అవినీతి తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.

గతంలో అమలైన విధానాల కారణంగా 9.52 లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సాగులో ఉన్న భూములపై హక్కులను ధృవీకరించి, అర్హులకే పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాలు మున్సిపాలిటీలుగా మారిన ప్రాంతాల్లో కూడా ఈ విధానం వర్తించేలా మార్పులు చేస్తున్నామని చెప్పారు.

భూమి వివరాలకు ఆధార్ తరహాలో ప్రతి సర్వే నంబర్‌కు భూధార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించడం, వేలాది సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఆధునిక సాంకేతికతతో సర్వే నిర్వహణ కోసం రోవర్ పరికరాలను వినియోగిస్తున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. గత పాలనలో జరిగిన లోపాలను సరిదిద్దుతూ ప్రజలకు సులభమైన సేవలు అందించడమే లక్ష్యమన్నారు. త్వరలో ఈ నియోజకవర్గంలో సబ్ రిజిస్ట్రార్, తహశీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## లొంగేవరకు యుద్ధం కొనసాగుతుంది

- **అమెరికా వ్యాఖ్యలకు ఇరాన్ కౌంటర్**
- **సైనిక బలం దెబ్బతినలేదని ఇరాన్ స్పష్టం**
- **ట్రంప్ వ్యాఖ్యలను ఖండించిన టెహ్రాన్**

టెహ్రాన్, ఏప్రిల్ 2 (తరంగాలు ప్రతినిధి): అమెరికా తమకు లొంగిపోయేవరకు యుద్ధం కొనసాగుతుందని ఇరాన్ ఘాటుగా హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ, తమ సైనిక సామర్థ్యాలు దెబ్బతినలేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ కమాండ్ ప్రధాన కేంద్రం అధికార ప్రతినిధి ప్రకటన విడుదల చేయగా, అధికారిక మీడియా ప్రసారం చేసింది. ఇరాన్ నౌకాదళం, వాయుసేన బలహీనపడ్డాయని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను టెహ్రాన్ ఖండించింది. తమ సైనిక వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయని, వ్యూహాత్మక సామర్థ్యం యథాతథంగా ఉందని పేర్కొంది. అమెరికా చేసిన ఆరోపణలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని తెలిపింది. అమెరికా తమ సైనిక మౌలిక వసతులను ధ్వంసం చేసిందన్న వాదనలను కూడా ఇరాన్ తిరస్కరించింది. తమ వద్ద ఆధునిక క్షిపణులు, సుదూర లక్ష్యాలను ఛేదించే డ్రోన్లు, గగనతల రక్షణ వ్యవస్థలు సమృద్ధిగా ఉన్నాయని వెల్లడించింది. అమెరికా నిఘా వర్గాలకు తమ పూర్తి సామర్థ్యాలపై సరైన సమాచారం లేదని పేర్కొంది. అమెరికా చర్యలను ఇరాన్ తీవ్రంగా విమర్శించింది. ఆధునిక యుగంలోనూ మానవత్వానికి విరుద్ధమైన చర్యలకు పాల్పడుతోందని ఆరోపించింది. చిన్నారుల హత్యలు, అమానుష చర్యలు జరుగుతున్నాయని ఆరోపణలు గుప్పించింది. యుద్ధ పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ, తమ లక్ష్యాల్లో ఎలాంటి మార్పు లేదని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా అవమానానికి గురై, పశ్చాత్తాపపడి లొంగేవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపింది. ఇరాన్ చేసిన ఈ ప్రకటనతో అంతర్జాతీయ స్థాయిలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశముంది. పరిస్థితులను శాంతియుతంగా పరిష్కరించేందుకు ప్రపంచ దేశాలు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నేను బతికుండగా.. డంపింగ్ యార్డ్ పెట్టనివ్వను

- **హుజురాబాద్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమరశంఖం**
- **తాను బతికుండగా డంపింగ్ యార్డ్ పెట్టనివ్వనని భీష్మ ప్రతిజ్ఞ**
- **ఏప్రిల్ 7, 8 తేదీల్లో నిరసన దీక్షకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే**
- **ఏప్రిల్ 3న హుజురాబాద్ బంద్‌ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి**



హుజురాబాద్, ఏప్రిల్ 2(తరంగాలు ప్రతినిధి) హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని సిర్సపల్లి సమీపంలో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ అంశంపై స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను బతికుండగా హుజురాబాద్ గడ్డపై డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయనిచ్చే ప్రసక్తి లేదని ఆయన గురువారం స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మరియు నాయకులతో కలిసి డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన ఆయన, ఈ సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వులను బహిరంగంగా చదివి వినిపించారు. స్వయంగా ముఖ్యమంత్రే ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారని, ఇది ప్రజల జీవన్మరణ సమస్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణం దెబ్బతిని, ప్రజలు ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టమయ్యే ఈ ప్రాజెక్టును ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డంపింగ్ యార్డ్ ప్రతిపాదనకు నిరసనగా ఈ నెల 3వ తేదీన (శుక్రవారం) హుజురాబాద్ బంద్‌కు కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ బంద్‌ను రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు మరియు స్వచ్ఛంద సంస్థలు విజయవంతం చేయాలని కోరారు. దవాఖానాలు, మెడికల్ షాపులు వంటి అత్యవసర సేవలు మినహా మిగతా అన్ని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి ప్రభుత్వానికి తమ నిరసన తెలపాలని విజ్ఞప్తి చేశారు. శాంతియుతంగా జరిగే ఈ బంద్‌ను అడ్డుకోవాలని పోలీసులు ప్రయత్నించవద్దని, ఇది ప్రజలందరి సమస్య అని ఆయన పేర్కొన్నారు. తొలుత 4వ తేదీన బంద్ అనుకున్నప్పటికీ, తనకు సిఐడి విచారణ ఉన్నందున చట్టాన్ని గౌరవిస్తూ ఒక రోజు ముందుగానే బంద్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే ఏప్రిల్ 7 మరియు 8 తేదీల్లో తాను స్వయంగా దీక్షకు దిగుతానని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రకటించారు. జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే దీక్షా శిబిరంలో ఉదయం నుండి సాయంత్రం వరకు కూర్చుని నిరసన తెలుపుతానని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ విషయంపై ముఖ్యమంత్రితో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ మరియు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు లేఖలు రాసినట్లు ఆయన వివరించారు. అసెంబ్లీలో కూడా ముఖ్యమంత్రికి దండం పెట్టి మరీ హుజురాబాద్ ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని కోరానని, అయినా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లడం సరికాదని ఆయన విమర్శించారు. డంపింగ్ యార్డ్ కమ్ ఎనర్జీ ప్లాంట్ పనుల కోసం ఎవరూ టెండర్లు వేయవద్దని కౌశిక్ రెడ్డి కాంట్రాక్టర్లను హెచ్చరించారు. హైదరాబాద్‌లోని జవహర్ నగర్ ప్లాంట్ వల్ల అక్కడి ప్రజలు పడుతున్న నరకాన్ని అందరూ చూస్తున్నారని, హుజురాబాద్‌కు ఆ గతి పట్టనివ్వబోమని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా టెండర్లు వేస్తే అడ్డుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. హుజురాబాద్ గడ్డ పోరాటాలకు నిలయమని, తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ఈ ప్రాంత ప్రజలు తమ అస్తిత్వం కోసం మళ్లీ పోరాడతారని ఉద్వేగంగా చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఏకమై ఈ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

జాతీయ దిన పత్రిక

తరంగాలు


## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 317వ వర్ధంతి వేడుకలు



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 2, ( తరంగాలు ):**మండలంలోని షాపల్లి గ్రామంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 317 వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాళ్లపెల్లి సుభాష్ చంద్రబోస్,తాళ్లపెల్లి సురేష్, మాచర్ల రమేష్,సోమయ్య, సిపిఎం నాయకులు రాపర్తి సోమయ్య, వెంకన్న, దర్గయ్య, కొడారి యాకయ్య, యాదగిరి, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేద ప్రజల కోసం పనిచేస్తున్నా సిపిఐ కి విరివిగా విరాళాలు ఇవ్వండి



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 2, (తరంగాలు):** భారత కమ్యూనిస్టు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సామూహిక నిధి సేకరణ మండల కేంద్రంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి.రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం సమాజంలో దోపిడీ,పీడనలేని వ్యవస్థ అయినా సోషలిజం లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలను నిర్మిస్తున్నది. అనుబంధ సంఘాల ద్వారా వివిధ ప్రజాసమస్యలపరిష్కారంకోసంఉద్యమాలను నడుపుతున్నది. నేడు సమాజంలో పాలకవర్గాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాల్లో పాల్గొనాలని ఆకాంక్ష అనేకమందిలో ఉన్నప్పటికిని తమ వృత్తిరీత్యా వ్యక్తిగత పనుల అవసరాల రిత్యా సమయాన్ని కేటాయించలేకపోవచ్చు కానీ కమ్యూనిస్టు పార్టీ చేస్తున్నటువంటి మహత్తరమైన రాజకీయ పోరాటంలో ఆర్థికంగా సహకరించి ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఏప్రిల్ 1 నుండి 10 వ తారీకు వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం ప్రజల వద్దకు సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు వస్తున్న సందర్భంగా అన్ని రకాలుగా చేయూతను అందించి పటిష్టమైన పార్టీ నిర్మాణం కోసం ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వెలకట్టలేని త్యాగాలతో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ అనేక నిర్బంధాలను దాటుకుంటూ ప్రజల కేంద్రంగా ఉద్యమాన్ని నిర్వహించింది. దేశ స్వాతంత్ర పోరాటం నుంచి మొదలుకొని మహత్తరమైన తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజా రాశులను ఏకం చేసి పాలకవర్గాల మెడలు పంచింది.భూ సంస్కరణచట్టం ,ఈఎస్ఐ ,పీఎఫ్ ,సమాచార హక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వయోజనులకు ఓటు హక్కు కోసం అనేక పోరాటాలు చేసి విజయాలుసాధించింది.ప్రజల సమస్యలను పరిష్కరించకుండా మతవిద్వేషాలు రెచ్చగొడు ఈ పార్టీకి ప్రజల నుంచిభవిష్యత్తులో ప్రజల మద్దతుతో మరిన్ని త్యాగాలతో కూడిన పోరాటాలకు సిద్ధపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎండీ యాకుబ్ పాషా, పార్టీ మండల కార్యవర్గ సభ్యులు వడ్లకొండ. సుధాకర్, మహిళ సమాఖ్య నాయకురాలు ఎండీ నుర్నిశ, పార్టీ నాయకులు వేల్పుల. పెద్దరాములు, రాడపక సత్తయ్య, మంద బుచ్చయ్య, కోడారి మల్లేశం,బుల్లె సాయులు, ఎండీ అలీఫా,ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరి పర్యటన అడ్డుకుంటారు అని ముందస్తుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 2,(తరంగాలు):** మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొనే గ్రామ సభలో బి ఆర్ యస్ పార్టీ నాయకులు లేకుండా ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. గతంలో కడియం శ్రీహరి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,ఈ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అడుగుతారని ముందస్తుగా సభకు రాకుండా చేయడం సరైన పద్ధతి కాదు అని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని తెలపడం జరిగింది.నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి 1400 కోట్ల నిధులు తీసుకొచ్చాను అని చెబుతున్నారు కదా ఉప్పుగల్ గ్రామానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారో తెలియజేయాలి, ఎమ్మెల్యే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఉప్పుగల్ నుండి రఘునాథపల్లి వరకు బాట నిర్మానం, మర్రి దగ్గర నుండి నష్కల్ వరకు బిటి రోడ్డు నిర్మాణం, పోచమ్మ దేవాలయం నుండి దోండ్ల వరకు సిసి రోడ్డు నిర్మాణం, పడమటి వాడకు స్మశాన వాటిక,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు నిర్మిస్తామని చెప్పి ఇచ్చిన హామీలు ఎక్కడ పోయాయి అని గుర్తు చేశారు.అదేవిధంగా మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు, ఉచిత విద్యుత్ అందరికీ వర్తించడం లేదని, గ్యాస్ సబ్సిడీ రావడంలేదని, మహిళా విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, రాజీవ్ యువ వికాస్ పథకం ప్రవేశపెట్టి యువతకు ఐదు లక్షల సబ్సిడీతో కూడిన లోన్లు ఇవ్వాలని,గతంలో కొన్న వడ్లకు బోనస్ ఇవ్వాలని, మరియు మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం మండలంలో కేటాయించాలని ప్రశ్నించే హక్కు మాకు ఉన్న కూడా మమ్మల్ని నిర్బంధించడం సరైన పద్ధతి కాదు కాని గ్రామ సభకు హాజరై గ్రామంలోని అభివృద్ధి పనులు చర్చించే అవకాశం లేకుండా బిఆర్ఎస్ నాయకులను గ్రామ శాఖ అధ్యక్షుడు నాయిని నరేష్ ,మండల జాయింట్ సెక్రెటరీ పులి ధనుంజయ , మండల నాయకులు గోలి అన్నా రెడ్డిని, ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన గంట సంజీవరెడ్డి



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్. 02, తరంగాలు:**కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన చిరగని బూచి రాములు - సరితల కుమార్తె అనూష-సురేష్ వివాహ వేడుకలు ఎం కె ఫంక్షన్ హాల్ నందు జరగగా ఈ కార్యక్రమానికి హాజరై కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి , కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు లు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురెల్లి సతీష్, తాళ్లపూసపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు నేరేటి కొమరయ్య, చంద గోపి,పాల శ్రీనివాస్, బన్నీశెట్టి వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మార్కెట్ చైర్మన్ సంజీవ రెడ్డి



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, ఏప్రిల్. 02, తరంగాలు:**కేసముద్రం మండలం సప్పిడి గుట్ట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, స్థానిక సర్పంచ్ బానోతు బద్రునాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉపాధి హామీ నిధుల క్రింద 20 లక్షల రూపాయలను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మంజూరు చేసినారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవన నిర్మాణము త్వరగా పూర్తి చేయాలని. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా మారుమూల ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజులలో ప్రణాళికలతో ముందుకు పోవుతున్నటువంటి ప్రభుత్వాన్ని ఆదరించి పల్లెలను అభివృద్ధి చేసుకోవాలని సందర్భంగా కోరినారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, కూరెల్లి.సతీష్, ఉపసర్పంచ్ భానోత్ రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిదురాల. వసంతరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి వినయ్, పి ఆర్ ఏ ఈ విద్యాసాగర్, గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతువాలు, జాటోత్ బిక్షపతి, బానోత్ శ్రీను, విద్యా కమిటీ చైర్మన్ బానోత్. రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, బానోత్ నంద పాల్గొన్నారు.

## సింగరేణి జి.ఎం ని కలిసిన 21 అఖిలపక్ష కమిటీ నాయకులు,సర్పంచులు



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 2, ( తరంగాలు):** విజయలక్ష్మి నగర్ ఓసీ నిర్వాసిత ప్రాంతాన్ని, ఖాళీ చేయాలని సింగరేణి అధికారులు ప్రజలకు చెప్పటంతో వెంటనే విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ సర్పంచులు, అఖిలపాక్ష కమిటీ నాయకులు జిఎం ని కలిసి మెమోరండం అందజేశారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఇలాంటి నిర్ణయం తీసుకొని ఖాళీ చేయమని ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సరైన విధానం కాదు అని అన్నారు. ఏదైనా ప్రభుత్వ అనుమతితో పూర్తి స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని, లేని పక్షంలో ఎలాంటి పోరాటం చేయడానికి అయిన సిద్ధంగా ఉంటామని తెలిపారు. ప్రజలకు న్యాయం చేసే విధంగా మా కార్యాచరణ ఉంటుందిని, తర్వాత జరిగే పరిణామాలకు సింగరేణి పూర్తి బాధ్యత వహించాల్సి వుపస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, తిలక్ నగర్ సర్పంచ్ ధనసరి స్రవంతి,ఉప్పసర్పంచ్ ఖాసీం,అఖిలపక్ష పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్,మంచాల వెంకటేశ్వర్లు,అబ్దుల్ నభి,ఎట్టి హరికృష్ణ,వడ్ల శ్రీను,ధనసరి రాజు,తేజవత్ లాలు, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

- ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులు



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 2, ( తరంగాలు):** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 14, 15వ వార్డులలో గల హనుమాన్ గుడి వద్ద, హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్రబి డానియల్ దంపతులతో కలిసి ప్రారంభించారు.

భక్తి, సేవా భావంతో ప్రారంభమైన ఈ అన్నదానం కార్యక్రమం స్థానిక ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది.స్థానిక వార్డు కౌన్సిలర్లు సోనీ బాయ్ కోరి, నీరుడు ఉపేంద్ర ఆధ్వర్యంలో, నిర్వహించిన ఈ కార్యక్రమంలో హరిహర క్షేత్రం దేవాలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, 10వ వార్డు కౌన్సిలర్ మెరుగు కార్తిక యాదవ్, ఆదివాసి సంఘాల నాయకుడు పెండేకట్ల యాకయ్య దొర, యూత్ కాంగ్రెస్ నాయకులు సుమిత్ కోరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, పెద్ద ఎత్తున హాజరైన స్థానిక ప్రజలు ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసి సేవే మహోన్నతమైనది అనే సందేశాన్ని చాటిచెప్పారు.

## బాలాజీ నగర్ పంచాయతీలో గ్రామసభ




**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 2, ( తరంగాలు )** ఇల్లందు మండలం బాలాజీ నగర్ పంచాయతీ నందు ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక 99 రోజు లో భాగంగా సర్పంచ్ పాయం స్వాతి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వార్డులలో పారిశుద్ధ పనులు సక్రమంగా నిర్వహిస్తున్నారని, ఆసరా పెన్షన్, రేషన్ కార్డ్స్ కు అప్లికేషన్స్ పెట్టుకోవాలని ప్రజలకు తెలిపారు. వార్డు ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని వార్డులో ఉన్న సమస్యలను తెలియపరిచారు.అదే విధంగా వార్డులో కొత్తగా పెన్షన్ కావలసినవారు, మిషన్ భగీరథ నీటి పంపులు లేనివారు, ఇందిరమ్మ ఇళ్లు, ఇతర ఇతర దరఖాస్తులను కార్యదర్శి కి ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందుతున్నాయని వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాయం స్వాతి, ఉప సర్పంచ్ ఈశ్వరమ్మ, స్పెషల్ ఆఫీసర్, డ్వాక్రా వివో మెంబర్స్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్స్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దుర్గారావు, పంచాయతీ కార్యదర్శి, వార్డ్ మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సైదులు, తురక విజయ్, చాంద్ పాషా, రాంబాబు, గ్రామ పెద్ద మనుషులు గడ్డం శీను, అరకాల రాజయ్య, పంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా గ్రామసభ



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 2, ( తరంగాలు ):** ఇల్లందు మండలం సుదిమళ్ళ గ్రామపంచాయతీ నందు ప్రజా పాలన--- ప్రగతి ప్రణాళిక 99 రోజుల లో భాగంగా సుదిమళ్ళ పంచాయితీలో సర్పంచ్ కుంజ సుగుణయ్య ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పంచాయితీ లోని పరిశుద్ధ పనులు, భూముల సమస్యలు, స్థానిక మౌలిక వసతులు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజ సుగుణయ్య, ఉప సర్పంచ్ ఊకే లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్స్, వివో లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం





- వర్ధన్నపేట ఎస్సై మేరుగు రాజు
- ఇల్లందలో ఘనంగా పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 2,తరంగాలు** : రాచరికపు వ్యవస్థ నీడలో జమిందార్లు,జాగీర్దారుల అరాచకాలను సహించలేక... మొగలాయిల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని సామాన్య ప్రజల హక్కులను కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని వర్ధన్నపేట ఎస్సై మేరుగు రాజు అన్నారు. గురువారం బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండలం ఇల్లంద గౌడ సంఘం అధ్యక్షులు సమ్మట సూరి గౌడ్ , ఉపాధ్యక్షులు, కళ్ళు గీతా కార్మిక సంఘం వరంగల్ జిల్లా గౌరవ సలహాదారులు సట్ల సూరయ్య గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎస్సై మెరుగు రాజు హాజరై గౌడ సంఘం అధ్యక్షులు సమ్మట సూరి గౌడ్ , ఉపాధ్యక్షులు సట్ల సూరయ్య గౌడ్, పోశాల వెంకన్న గౌడ్, గౌడ సంఘం సభ్యులతో కలిసి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన విరోచిత పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు.గెరిల్లా పోరాటంతో గోల్కొండ కోటను జయించిన వీరుడు పాపన్నగౌడ్ అని, బహుజనుల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన పాపన్నగౌడ్ ఆదర్శప్రాయుడని, ఆయన సేవలు చిరస్మరనీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు మడ్డి రాజయ్య గౌడ్, సట్ల నరసింహులు గౌడ్, సట్ల లక్ష్మీనారాయణ గౌడ్, సమ్మెట యాకయ్య గౌడ్, పెద్దగోని కవి రాజు గౌడ్, సట్ల సుభాష్ గౌడ్, సట్ల సాయిలు గౌడ్, సమ్మట వెంకటేశ్వర్లు గౌడ్, సమ్మెట శ్రీరాములు గౌడ్,బాలగాని రాజు గౌడ్,బత్తిని రాజ బాబు గౌడ్,సట్ల అనిల్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ పేరు తీసేస్తే సహించేది లేదు:టీపీసీసీ సభ్యులు దస్రునాయక్



మాట్లాడుతున్న టీపీసీసీ సభ్యులు దస్రునాయక్

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్. 02, తరంగాలు:ఎన్నార్జీఎస్ కు ఉన్న మహాత్మా గాంధీ పేరును తీసేస్తే సహించేది లేదనీ టీపీసీసీ సభ్యులు గూగులోత్ దస్రునాయక్ హెచ్చరించారు . గురువారం రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు, అసంఘటిత కార్మికుల నేషనల్ చైర్మన్ ఉదిత్ రాజ్, తెలంగాణ చైర్మన్ కౌశల్ సమీర్ సూచనల మేరకు ఎంజీనార్ఈజీఏ బచావో -- వీబీబిజిబిరామ్‌బిజీ హఠావో కార్యక్రమంలో భాగంగా కెసముద్రం మండలంలోని ఆర్పనపల్లి, కోరుకొండపల్లి, మెహబూబ్‌పట్నం, సప్పిడిగుట్ట గ్రామాలలో కేకేసి రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు దాస్రు నాయక్ మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలోని ప్రభుత్వం కూలీల హక్కులపై దాడి చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. కూలీల పొట్టకొట్టి కాంట్రాక్టర్లకు లాభాలు ఇవ్వడం అమానుషం అన్నారు.ఎంజీనార్ఈజీఏ బలహీనపరిచే ప్రతి ప్రయత్నాన్ని అడ్డుకుంటామని పేర్కొన్నారు.గాంధీ పేరు తీసేయడం దేశ చరిత్రను అవమానించడమే అన్నారు. పేదల హక్కుల కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తామని ఈసందర్భంగా దస్రునాయక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు మున్న జానీ , జిలానకే సముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ.ఆయుబ్ ఖాన్ , కెసముద్రం యూత్ కాంగ్రెస్ పట్టాన అధ్యక్షుడు రియాజ్ ఖాన్, ఆర్పంపల్లి సర్పంచ్ వెంకటమ్మా , కోరుకొండపల్లి సర్పంచ్ బాలాజీ రెడ్డి, మెహబూబ్‌పట్నం సర్పంచ్ ఎల్లయ్య, సప్పిడిగుట్ట సర్పంచ్ భద్రు నాయక్ తదితర స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# బాలల సంరక్షణకు కట్టుబడి ఉన్నాం

పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 2 (తరంగాలు) : బాలల సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ సభ్యులు ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రమాణం చేశారు. కూసుమంచి మండలంలోని గైగొళ్లపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో అంగన్ వాడీ టీచర్ యశోద ఆధ్వర్యంలో బాలల సంరక్షణ ప్రమాణం చేపట్టారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో బాలల సంరక్షణ కోసం ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలు తూచా తప్పకుండా అమలు చేస్తూ బాలల సంరక్షణే ధ్యేయంగా, ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూళనకు ప్రత్యేకంగా శ్రద్ధ వహించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గడ్డం శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి చంటి, సర్పంచ్ భాగవత అనుష. ఉప సర్పంచ్ జిల్లా లింగయ్య, అంగన్వాడి టీచర్లు గుగ్గిల్ల యశోద, బూబ, శారద, ఆశా వర్కర్లు, గ్రామదీపిక, తదితరులు పాల్గొన్నారు.



# పిడిపస్ ఏస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బట్టల పంపిణీ

- అధ్యక్షులు, బనీశెట్టి వెంకటేష్,విజయ లను అభినందించిన జాన్ మహబూబ్



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్.02,** తరంగాలు:దవేఆఫ్ సాల్వేషన్, మినిస్ట్రీ సొసైటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలవరం జిల్లాలోని , కూనవరం మండలంలోని, బొనూద్ను‌నూరు తాటిలంక పాలడుగు పలు గ్రామాలలో నీ నిరుపేద విద్యార్థులకు, ట్రైబల్స్, కొయ్య నిరుపేద ప్రజలకు, బట్టలు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్ పంపిణీ సోమవారం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జాన్ మహబూబ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇలాంటి నిరుపేద లకు సేవ చేయడం అభినందనీయమని ఆ దేవుడు వేరి కుటుంబం దీవించాలని ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు పెళ్లిరోజు తమకు ఉన్న దాంట్లో కొంత ఇతరులకు సేవ కార్యక్రమం చేయాలని నిరుపేదలకు సాయం అందించాలని ఆయన అన్నారు. బనిషెట్టీ విజయ వెంకటేష్ మాట్లాడుతూ ఆ దేవుని దీవేన ప్రజల ఆశీర్వాదంతో దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడతామని ప్రజల దీవెనలు కావాలని ప్రజలందరు సంతోషంగా ఆరోగ్యంగా తో ఉండాలని ఆ దేవుని రక్షణ మనందరికీ ఉండాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, గుణగంటి అశోక్ తెల్లం మార్క్ రాంబాబు , ఫర్ జాన, సలోమి సంఘం తదితరులు పాల్గొన్నారు.

# మండలవ్యాప్తంగా గ్రామసభలు విజయవంతం


- ఎంపీవో రాజావావు వెల్లడి
- పాలేరులో హాజరైన పీఆర్
- డిప్యూటీ కమిషనర్ విద్యాలత .
- జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు .
- పండుగలా గ్రామసభల నిర్వహణ.
- ప్రజాపాలనపై ప్రజల అభిప్రాయాల సేకరణ



**పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 2 (తరంగాలు ) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులయాక్షన్ ప్లాన్ లో భాగంగా కూసుమంచి మండలవ్యాప్తంగా 41పంచాయతీలలో గ్రామసభలు విజయవంతంగా పూర్తయినట్లు ఎంపీవో రాజరావు తెలిపారు. గురువారం పాలేరులో సర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన "ప్రభుత్వ పథకాలు, ప్రగతి ఒ లబ్ధిదారులు అనుభవం" గ్రామ సభ లో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ సీఈఓ విద్యాలత , జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మండల ప్రత్యేక అధికారిని శ్రీలత, మండల పరిషత్ అధికారి రాజారావు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఉప సర్పంచ్ ,వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామసభలు విజయవంతంగా పూర్తయినట్లు ఎంపీడీవో రాజారావు ప్రకటించారు. ఆయా గ్రామసభల్లో అధికారులు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు అనంతరం గ్రామస్తులు భవిష్యత్తులో అందించబోయే ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామసభలలో మండలవ్యాప్తంగా విజయవంతం అయినట్లు తెలిపారు. రాబోయే రోజులలో గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించడానికి ఈ గ్రామసభలు ఉపయోగపడుతాయన్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో గ్రామసభలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో వేసిన దరఖాస్తులు ప్రత్యేకంగా పరిశీలన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీల పాలకవర్గాల సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి ఆలయంలో కందాళ పూజలు

**పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 2 (తరంగాలు) :** గైగొళ్లపల్లి గ్రామపంచాయతీ హట్యాతండాలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని పాలేరు మాజీ శాసన సభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం దినదినాభివృద్ధి చెందాలని, ప్రతిఒక్కరు భక్తిభావంతో ఉండాలని కోరారు. అనంతరం ఆలయకమిటీ ఆధ్వర్యంలో తేనీటి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాధవత్ సైదులు, అనూష, గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS
శుక్రవారం, 03 ఏప్రిల్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# ప్రతి పౌరుడికి న్యాయం జరగాలనేదే రేవంత్ రెడ్డి ఉద్దేశం

- కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు.



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్. 02,తరంగాలు:ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక వార్డు సభలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు.ప్రజల సమస్యల పరిష్కారం, వార్డుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా కేసముద్రం మున్సిపాలిటీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన వార్డుల సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు.ఈ సందర్భంగా డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పౌరుడికి న్యాయం జరగాలని ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఈ 99 రోజుల ప్రగతి ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం పెంచి, ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం, ఉచిత బస్సు, గృహ జ్యోతి, వివిధ పథకాలపై చర్చించి, లబ్ధిదారుల నుండి అభిప్రాయాలను సేకరించారు, ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త పథకాలు అయినా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం,ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం, గ్రామానికి కావలసిన అవసరాలు, సమస్యలను తెలుసుకొని పరిష్కారం మీద చర్చించి అధికారులను పరిష్కరించాల్సిందిగా కోరారు.వార్డుల్లో ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలంతా ప్రజా ప్రభుత్వంలో శ్రీభాగస్వాములై మీ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజాసభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు తరాల వీరేష్ యాదవ్,బానోత్ విజయ,ఆగే రాము,జాటోత్ సుజాత, బానోత్ అరుణకుమారి,అధికారులు వార్డు ఆఫీసర్ అన్సారీ,స్పెషల్ ఆఫీసర్ క్రాంతి, శ్రీనివాస్,మోహన్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారానే సమస్యలు పరిష్కారం



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 2, (తరంగాలు):** ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా జఫర్గడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2సంవత్సరాల 4నెలలు అవుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో ప్రతీ గ్రామంలో గ్రామ ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును ప్రజలకు వివరించి, గ్రామ సమస్యలను తెలుసుకొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. 32ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నాను అంటే నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే కారణం అని అన్నారు. ఉప్పుగల్ గ్రామం అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం ఉందని అందుకే ఉప్పుగల్ గ్రామ సమస్యలు తెలుసుకునేందుకు ఈ గ్రామ సభకు హాజరైనట్లు వెల్లడించారు. గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడే ఆకేరు వాగు పై చెక్ డ్యామ్, బ్రిడ్జి నిర్మాణం, గ్రామంలో అనేక కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేసుకున్నామని అన్నారు. మళ్ళీ ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత ఉప్పుగల్ గ్రామానికి సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు 60లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. చాలా ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయం పనులను వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. రిజర్వాయర్ కు ఉప్పుగల్ పేరు పెట్టిస్తానని అలాగే నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి చెరువు పాత ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు తూము ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆకేరు వాగు పై బ్రిడ్జి నిర్మాణం పరిశీలిస్తానని అన్నారు. మొదటి విడతలో 50ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే 41ఇండ్లు నిర్మాణం అవుతున్నాయని అన్నారు. రెండవ విడత మరో 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏప్రిల్ చివరి నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసి గృహ ప్రవేశం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు. పని చేయని వారే ఎక్కువగా మాట్లాడుతారని, అవినీతి అక్రమాలకు పాల్పడిన వారు, దళిత బందు అమ్ముకున్న వారు కూడా అతిగా మాట్లాడుతున్నారని అలాంటి వారికీ మాట్లాడటానికి కొంచెం అయిన సిగ్గు ఉండాలని ఏద్దేవా చేశారు. నా రాజకీయ జీవితంలో ఏ ఒక్కరి దగ్గరైనా పనులు ఇప్పిస్తానని, పథకాలు ఇప్పిస్తానని ఒక్క రూపాయి అయిన తీసుకున్నానో మీరే చెప్పాలని అడిగారు. అవసరమైతే నాదే రూపాయి ఖర్చు చేస్తనే తప్ప ఎవరి దగ్గర రూపాయి ఆశించని స్పష్టం చేశారు. అందరికంటే ఎక్కువగా నిధులు కేటాయించి ఉప్పుగల్ గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాంబరాజు, , ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు, తహసీల్దార్ శ్రీనివాస్ , ఎంపీడివో సుమన్ , వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గట్టుసింగారంలో గ్రామసభ విజయవంతం




**పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 2(తరంగాలు) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా కూసుమంచి మండలంలోని గట్టుసింగారం గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభ విజయవంతం అయినట్లు పంచాయతీ కార్యదర్శి సాలె ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేడేపల్లి విజయ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ప్రభుత్వం నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా చదివి వినిపించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందించేందుకు సంకల్పంతో పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారితో పాటు పాలకవర్గంనుంచి వైస్ సర్పంచ్ శీలం జానయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూధార్ కార్డు కోసం భూముల సర్వే

- రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాపు జత
- మండలంలో నేటి నుండి అమలుకు శ్రీకారం



**పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 2 (తరంగాలు) :** రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి చట్టం అమలు చేసేందుకు కూసుమంచి మండలంను పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేశారని తహశీల్దారు సైదులు తెలిపారు. గురువారం సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి భూభారతి పోర్టల్లో అప్లోడ్ చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో రిజిస్ట్రేషన్ దరఖాస్తు ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యేవరకు ప్రతి దశలో రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ ఎస్ఎంఎస్ అలర్ట్స్ పంపిస్తారని చెప్పారు. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా వ్యవసాయ భూములకు సంబంధించి క్రయ, విక్రయ దారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇక్కడ ప్రతి సర్వే మ్యాప్ (ఎల్పీఎం) యూనిక్ నెంబర్తోపాటు ప్రతి సర్వే నెంబర్ కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్ కూడా ఇస్తామని వెల్లడించారు. రైతులు దరఖాస్తు చేసుకున్న తర్వాత సర్వే నిర్వహించడానికి అవసరమైన 16 మంది సర్వేయర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాము, జ్యోతి, సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



- 26 వ వార్డు కౌన్సిలర్ - మండల శ్రీదేవి శ్రీనివాస్
- మున్సిపల్ కమిషనర్ - కాటం భాస్కర్

**తరంగాలు, ఏప్రిల్:02, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట పట్టణ మున్సిపాలిటీ 26 వ వార్డులో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ స్థానిక వార్డు ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకుని, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకం క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు అందాలన్నదే మా లక్ష్యం అని, వార్డు అభివృద్ధి పనులు నిరంతరం విడతల వారీగా కొనసాగుతాయని, ముఖ్యంగా ఆసరా పెన్షన్ లు, ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇతర సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులందరికీ చేరేలా పూర్తిస్థాయిలో సహకరిస్తామని కౌన్సిలర్ హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఏ. స్వామి, ఆనంద్, ఆర్పీ అనురాధ, వార్డ్ ముఖ్యులు నాడెం సాంబయ్య, గుండెబోయిన శివకోటి, దోనాల రవి, బండి వేణు, అడుప రాంబాబు, నీరటి రంజిత్, నాడెం రామకృష్ణ, మార్త శంకర్, మార్త సాంబయ్య, మనగాని సాంబయ్య, కాంతల జనార్ధన్ రెడ్డి, నాసం వీరస్వామి, దోమ నిర్మల, మనగాని స్వప్న, కవిత, మాధురి, స్థానిక వార్డు ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి దాతల సహకారం

ఆలయ అభివృద్ధి కమిటీ





**తరంగాలు, ఏప్రిల్ :02, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని వల్లబ్ నగర్ శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు అందరి భాగస్వామ్యంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో నూతనంగా గణపతి, దుర్గమ్మ, నవగ్రహాలు, జోడి నాగులు, శివలింగం, నందీశ్వరుడు, ధ్వజస్తంభం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాల ప్రతిష్ట 30 ఏప్రిల్ 2026 రోజున ప్రతిష్టాపన కొరకు గ్రామ అభివృద్ధి కమిటీ నిర్ణయించడం జరిగింది. ఈ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గుడి గోపుర నిర్మాణం కొరకు పలువురు దాతలను సంప్రదించగా ముత్తినేని వీరస్వామి ని నిర్మాణానికి అవసరమైన సిమెంట్ కావాలని కోరగా వారు గుడికి ఎంత సిమెంటు అవసరమైన పూర్తిగా ఉచితంగా ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది. 21 వ వార్డు కౌన్సిలర్ శివరాత్రి స్వామి ని ఇటుకలు, ఇసుక కావాలని కోరగా వారు కూడా సానుకూలంగా స్పందించి గుడికి అవసరమైన ఇసుక, ఇటుక ఎంత అవసరం ఉన్నా కచ్చితంగా ఇస్తామని తెలిపారు. మరియు జిల్లా ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి ని సంప్రదించగా 25000/– రూపాయలు చందా రూపంలో ఇవ్వడం జరిగింది. అడగగానే సానుకూలంగా స్పందించిన దాతలకు ఆలయ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజలు, పెద్దలు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 4 వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గొంది సమ్మయ్య, ఉపాధ్యక్షులు ముత్యాల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి తలబోయిన బిక్షపతి, కోశాధికారి మంచినీళ్ల నాగరాజు, సహాయ కార్యదర్శులు అడ్డగట్ల రాజేందర్, జగ్గారావు, మంచినీళ్ల కృష్ణమూర్తి, సముద్రాల సదానందం, వంగల రాజలింగం, శంకర్ పెల్లి శ్రీనివాస్, ఈసం పెల్లి కట్టయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి





- 5 వ వార్డ్ కౌన్సిలర్ - పొన్నాల మనీష ప్రకాష్,
- జిల్లా ఓబీసీ చైర్మన్ - ఓర్సు తిరుపతి

**తరంగాలు, ఏప్రిల్ :02, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట పట్టణంలోని 5 వ వార్డు లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన సమావేశం మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేయగా కౌన్సిలర్ పొన్నాల మనీష ప్రకాష్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన– ప్రజా ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో పట్టణంలో అభివృద్ధి పనులు త్వరగా కొనసాగుతున్నాయని ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని అర్హులైన ప్రజలు అందిపుచ్చుకోవాలని అందుకు మా సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో, ఇందిరమ్మ పాలనలో ప్రజలకు పథకాలు అందుతున్నాయని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, మాజీ ఎంపీటీసీ దారంగుల కొమురయ్య, కుల పెద్దమనుషులు ఆకుల పెల్లి రమేష్, కొంగర సాంబయ్య, మాసు స్వామి, విష్ణు, నాగరాజు, జంపయ్య, జగదీష్, రాము, వార్డ్ ఆఫీసర్, ఆర్పీ లు, మహిళ సంఘాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం నిర్వహణ





- 98 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేసిన ఎమ్మెల్యే--- దొంతి మాధవరెడ్డి

**తరంగాలు, ఏప్రిల్:02, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బుధరావుపేట గ్రామంలో 47 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, అదేవిధంగా 244 కొత్త రేషన్ కార్డులు అందించామని గతంలో 2014 కి ముందు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు బుధరావుపేట గ్రామంలో 13 ఎకరాల ప్రైవేట్ భూమిని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం అందించామని, ఇప్పుడు ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని అన్నారు. త్వరలో నూతన పెన్షన్ లు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం నడుస్తున్న పథకాలు అన్ని దాదాపు గతంలో కాంగ్రెస్ హయాంలో అమలు చేసినవే అని ఆనాడు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేసే ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెసరు.రాణి గోవర్ధన్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, జిల్లా మైనారిటీ అధికారి రమేష్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆత్మ కమిటీ నియోజకవర్గ చైర్మన్ యడ్ల బిక్షం రెడ్డి, ఎమ్మార్వో నంగునూరి రమేష్, ఇంచార్జ్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మన గ్రామం...మన బాధ్యత




- ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం అలవాటుగా చేసుకోవాలి
- జిల్లా ఎస్పీ డాక్టర్స్ శబరిష్ పిలుపు
- వెంకటగిరి గ్రామంలో హెల్మెట్ల అవగాహన కార్యక్రమం

**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్. 0 2, తరంగాలు:**

మన గ్రామం మన బాధ్యత అని ఎస్పీ డా.శబరీష్ సూచించారు.జిల్లా వ్యాప్తంగా 42 గ్రామ పంచాయితీలలో, 13 వార్డులలో హెల్మెట్ ధరించాలానే నియమం 100శాతం అమలు.హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించిన గ్రామస్థులు, వార్డు ప్రజలు. ఏప్రిల్ 2 నుండి జిల్లాలో ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలు , వార్డులలో హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 42 గ్రామ పంచాయతీలు , 13 వార్డులలో ఈ కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా 100శాతం అమలు చేస్తూ, అన్ని గ్రామాలలో విస్తృతంగా ర్యాలీలు నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని హెల్మెట్ వినియోగంపై చైతన్యం కల్పించారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా 100శాతం అమలు చేశారు. గ్రామాల్లోకి హెల్మెట్ లేకుండా ప్రవేశం లేదని సూచిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా ఇప్పటి వరకు జిల్లాలోని 12 గ్రామాలలో 58 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, ఆయా గ్రామాలను సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచడం జరిగింది. ఈ చర్యల ద్వారా గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు, రోడ్డు భద్రత నియమాల అమలుకు కూడా సహకారం అందుతోంది. ఈ సందర్భంగా కేసముద్రం మండలం వెంకటగిరి గ్రామాన్ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్ సందర్శించి ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ సర్పంచులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, యువత, మహిళలు మరియు ప్రతి గ్రామస్థుడికి జిల్లా పోలీస్ శాఖ తరఫున మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఇక్కడితో ఆపకుండా, భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ మరిన్ని గ్రామాలకు విస్తరించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ వినియోగాన్ని అలవాటు చేసుకుని, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు, సీఐ సత్యనారాయణ, ఎస్సైలు క్రాంతి కిరణ్, నరేశ్, వెంకటగిరి సర్పంచ్ భూక్య జ్యోతి పవన్, కర్ణాకర్ ,గౌరయ్య, బిలియా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీస్ జిమ్ సెంటర్‌ను పరిశీలించిన సీపీ సన్ ప్రీత్ సింగ్

- పోలీసుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి
- జిమ్ పరికరాల స్థితిపై సమీక్ష
- ఆధునిక సదుపాయాలపై చర్చ



**వరంగల్, ఏప్రిల్ 2 (తరంగాలు ప్రతినిధి):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పోలీస్ జిమ్ సెంటర్‌ను పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం సందర్శించారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఈ జిమ్ సెంటర్ కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్శనలో భాగంగా జిమ్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు.జిమ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాల పనితీరు, వాటి వినియోగంపై కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. పరికరాల నిర్వహణ, వాటి నాణ్యతపై అధికారులతో చర్చించారు. సిబ్బంది ఆరోగ్యానికి అవసరమైన అన్ని సదుపాయాలు ఉండేలా చూడాలని సూచించారు.పోలీస్ ఉద్యోగులు రోజువారీ విధుల్లో ఒత్తిడిని ఎదుర్కొంటారని, అందుకే శారీరక దృఢత్వం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో జిమ్ సెంటర్ వంటి వసతులు వారి ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. అదనంగా, భవిష్యత్తులో జిమ్ సెంటర్‌లో ఏర్పాటు చేయాల్సిన కొత్త పరికరాలపై కూడా చర్చ జరిగింది. ఆధునిక సాంకేతికతతో కూడిన పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ సూచించారు. అవసరమైన ప్రతిపాదనలు త్వరగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జిమ్ సెంటర్ వినియోగాన్ని మరింత పెంచాలని, ప్రతి పోలీస్ సిబ్బంది రోజూ వ్యాయామానికి సమయం కేటాయించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉంటేనే విధులు సమర్థంగా నిర్వహించగలమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ, ఏసీపీలు, ఆర్.ఐలు పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు. జిమ్ సెంటర్ అభివృద్ధితో పోలీసుల పనితీరు మరింత మెరుగవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# త్రిపుర గవర్నర్ కు స్వాగతం పలికిన అధికారులు, ప్రజాప్రతినిధులు

**నల్గొండ అర్బన్, ఏప్రిల్ 2, తరంగాలు:**



రోడ్లు భవనాల అతిథి గృహం వద్ద త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు.గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డికి రోడ్లు, భవనాల అతిథి గృహం వద్ద రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

# 16 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియాపై నిషేధం విధించాలి

- కేంద్రానికి విజ్ఞప్తి చేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2,తరంగాలు :** దేశవ్యాప్తంగా 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా వేదికలపై నిషేధం విధించాలని వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోషల్ మీడియా ప్రభావంపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ఎంపీ ఈ అంశాన్ని ప్రస్తావించారు.సోషల్ మీడియా వేదికల దుర్వినియోగం దేశవ్యాప్తంగా పెరుగుతున్నదని ఎంపీ డా.కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. తప్పుడు సమాచార వ్యాప్తి, ఆన్‌లైన్‌లో పెరుగుతున్న విషపూరిత వ్యాఖ్యలు, సమాజంలో విభేదాలను పెంచే పరిస్థితులు వంటి అంశాలను ఎంపీ ప్రస్తావించారు. నియంత్రణలు లేకుండా కొనసాగుతున్న డిజిటల్ వేదికలు ప్రజాభిప్రాయాన్ని తప్పుదోవ పట్టించే పరిస్థితులు నెలకొంటున్నాయని ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు.సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభిప్రాయపడ్డారు. అవసరమైతే 16 ఏళ్ల లోపు వయస్సు గల వారికి సోషల్ మీడియా వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించాన్నారు.

# ఘనంగా బొమ్మల కట్టయ్య 82వ జయంతి వేడుకలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2,(తరంగాలు)** కరీమాబాద్, వరంగల్:ప్రముఖ సామాజిక కార్యకర్త, నిరుపేదల పెన్నిధి దళిత రత్నా, ప్రజారత్నా, బొమ్మల కట్టయ్య 82వ జయంతి వేడుకలు గురువారం రోజు కరీమాబాద్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఇట్టి కార్యక్రమం దీక్ష ఫౌండేషన్ మరియు కరీమాబాద్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో. బొమ్మల అంబేద్కర్ అధ్యక్షతన జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా కట్టయ్య విగ్రహానికి పూలమాలలు అలంకరించి బుధవందనం గావించి. యువజన సంఘం. యువకులకు వైట్ షర్ట్స్ మరియు విద్యార్థులకు బట్టల పంపిణీ కార్యక్రమం చేశారు. కార్యక్రమనంతరం వక్తలు మాట్లాడుతూ.. కట్టయ్య తన జీవితాంతం అణగారిన వర్గాల కోసం, ముఖ్యంగా విద్య మరియు సామాజిక చైతన్యం కోసం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. 1968లోనే పాఠశాలలను స్థాపించి విద్యాసేవలు అందించడమే కాకుండా, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేసుకున్నారు.కట్టయ్య స్ఫూర్తితో సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ కార్పొరేటర్స్ నాగపురి కల్పనా సంజయ్ మేడిది రజిత మధుసూదన్ మరియు కత్తరశాల వేణుగోపాల్. రాజ స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ కొంగర జగన్మోహన్ ఐదీఖీ. రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ కుమార్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మిద్ద పాక ఎల్లయ్య అంబేద్కర్ భవన్ కమిటీ అధ్యక్షురాలు తరాల రాజమణి నీల మల్లేశం కడారి కుమార్ మరియు భారతీయ బౌద్ధ మహాసభ నాయకులు కిషన్ కొమురయ్య పలువురు నాయకులు, బజ్జీరి వాసు బైరి నాగరాజు గడ్డం యుగేందర్ బండి రాజమణి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జక్కుల రాజు తరాల రవితేజ, ఎలుక నిశాంత్ నీలం రాజు నీలం స్వామి ఎలుక సిద్ధార్థ ఓ నరేష్. ఒంటెల సురేష్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# వరంగల్ రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం





**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 2,తరంగాలు** :వరంగల్ రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు గా విష్ణుకాబ్రా ఉపాధ్యక్షులు కనుకుంట్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బేతి అశోక్ బాబు జాయింట్ సెక్రెటరీ బలబద్ర రాము కోశాధికారి హనుమంతరావు ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం విల్లా ప్రాంగణంలోని దేవాలయంలో నిర్వహించారు .ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు తమ బాధ్యతలను స్వీకరించారు. ప్రధాన కార్యదర్శి బేతి అశోక్ బాబు మాట్లాడుతూ, విల్లా వాసుల సమస్యల పరిష్కారం, సాధారణ వసతుల మెరుగుదల, పారదర్శక వ్యవస్థ, మరియు సౌహార్ద వాతావరణం కోసం కృషి చేస్తామని వెల్లడించారు.రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ రాజ్యాంగం, నిబంధనలు, విధివిధానాలను నిషితంగా పాటిస్తాము సంఘ అభివృద్ధి, శ్రేయస్సు, సాఫల్యం కోసం పారదర్శకతతో, నిజాయితీతో పనిచేస్తామన్నారు.సభ్యుల హక్కులు, అభిరుచులను గౌరవిస్తూ, అందరి అభిప్రాయాలను సమానంగా పరిగణిస్తామన్నారు.ఎవరి మీదా పక్షపాతం, అన్యాయం లేకుండా సేవ చేయడానికి కట్టుబడి ఉంటామని,సంఘ ఆస్తి, నిధులు, రికార్డులను జాగ్రత్తగా, బాధ్యతతో నిర్వహిస్తామన్నారు.సంఘ ఏకతా--సమన్వయాన్ని కాపాడుతూ, శాంతి--శ్రేయస్సును పెంపొందిస్తామని,మా పదవిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించమని,అప్పగించిన బాధ్యతలను శ్రద్ధగా, సమర్థవంతంగా నిర్వర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమానికి సంపత్ రావు,పెంచలయ్య ,అజయ్ రఘువీర్ ,పూర్ణ చందర్ ,సదానందం ,శ్రీనివాస్ ,సోమ వేణు ,బేతిరాజు విల్లా వాసులు, పెద్దలు పాల్గొని కమిటీ సభ్యులను ఆశీర్వదించారు. ఎన్నికైన కార్యవర్గానికి సహకరించిన విల్లా యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యం



- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమం
- మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వాట్సాల్ టాపో

**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్. 02, తరంగాలు** :ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వాట్సాల్ టాపో అన్నారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్ కేసముద్రంలో మున్సిపల్ కమిషనర్ టి. శ్రీనివాస్ అధ్యక్షతనలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా వార్డ్ సభ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వాట్సాల్ టాపో , మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ ని ఉద్దేశిస్తూ అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని అన్నారు ఈ ప్రణాళికలో భాగంగా కేసముద్రం మున్సిపాలిటీ ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని ప్రాధాన్య క్రమంలో పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది అని ప్రజలకు తెలియజేశారు. కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యంగా తాగునీటి సౌకర్యాల మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు, పేద ప్రజలకు సంక్షేమ పథకాల అమలు, ఆరోగ్యం, విద్య రంగాల్లో మెరుగుదల ఇవి అన్నీ 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో ముఖ్య అంశాలనీ తెలిపారు. ప్రతి ఒక్కరి సమస్యను వినడానికి, పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు మీ సమస్యలను మా దృష్టికి తెలియజేయాలి అని అన్నారు.అందరూ కలిసి పని చేస్తే మున్సిపాలిటీ ఆదర్శగా తీర్చిదిద్దవచ్చు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్స్ తరాల వీరేష్ యాదవ్,వేముల భారతి, వల్లందాస్ ఉమా, కనుకుల సుభద్ర, మేకల శారదా , వినయ్ రెడ్డి, అధికారులు, వార్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ అర్బీ, ఏప్రిల్ 2,తరంగాలు** :నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక గ్రామసభలో రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్ రజిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఇతర ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకొని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవడం, అలాగే గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై చర్చ జరిగింది.మంత్రి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, తిప్పర్తి మండల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజల వినతులను స్వీకరించి, సత్వర పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి



వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 2,తరంగాలు :అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అన్నారు.ప్రజా పాలన – ప్రగతి ప్రాణాలిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 8 డివిజన్లో వార్డు సభకు ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి హాజరయ్యారు.ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలకించిన అనంతరం వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ పారదర్శకంగా సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు అర్హులకు అందజేస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఫ్రీ బస్సు, ఉచిత గ్యాస్, 200 యూనిట్ల కరెంటు, రైతు బంధు, రైతు బీమా, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి,వడ్డీ లేని రుణాలు,రేషన్ కార్డులు మీకు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.



ప్రజలకు ఏ సమస్య ఉన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరింప చేస్తున్నారని చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని, విచారణ చేపట్టి అర్హులకు సంక్షేమ పథకాలు ఇస్తామని అన్నారు.8వ డివిజన్లో గాని పట్టణంలో గాని ఏ సమస్య ఉన్న తమకు తెలియజేయాలని ఆ సమస్యను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింప చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజాభివృద్ధి సాధ్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్,8 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్కతట్ల రాజు యాదవ్, హోటల్ శ్రీనివాసు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గంగాధర్ రావు, ఎస్కే మంజూర్,లింగం రజిత రెడ్డి, పాక సుజాత, వర్ధన్నపేట మున్సిపాలిటీ అధికారులు, 8వ డివిజన్ అదిధకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు

# ప్రజలకు చేరవేసేందుకే గ్రామ సభలు





**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**వర్ధన్నపేట ప్రతినిధి,2 ఏప్రిల్, తరంగాలు** : ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు మరింత చేరవేసేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.

ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం

వర్ధన్నపేట మండలం కొత్తపేల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో మంత్రి వర్షన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలసి పాల్గొన్నారు.ముందుగా రాష్ట్ర గీతం తో గ్రామ సభ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పై రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రసంగాన్ని వినిపించారు.అలాగే వివిధ పథకాల లబ్ధిదారులు ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను తెలియజేస్తూ.. ప్రజా ప్రభుత్వంలో నిరుపేద లైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సునీత అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో మంత్రి







మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, ప్రజల ఆకాంకఅవసరాలను అర్థం చేసుకుని వారికి నిజమైన ఆర్థిక భరోసా కల్పించేలా వినూత్న సంక్షేమ పథకాలను రూపుదిద్దుతూ ముందుకు సాగుతోందని

అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేరువగా పాలన అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని తెలిపారు. గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించడం ఈ గ్రామసభల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

గ్రామ/వార్డు సభల ద్వారా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో పాటు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత వైద్య సేవలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరుస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. "ప్రస్తుతం ప్రజలు అప్పులు చేయకుండా, ఆస్తులు తాకట్టు పెట్టకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్యం పొందుతున్నార అని అన్నారు.రెండవ విడతలో

నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఐదు కీలక పథకాల గురించి మంత్రి వివరించారు. అంగన్‌వాడీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ విద్యార్థులకు "ముఖ్యమంత్రి బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్" ద్వారా ఉదయం అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వరకు విస్తరించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించనున్నట్లు చెప్పారు.

"ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా" పథకం కింద ఇంటి యజమాని అకస్మిక మరణం సంభవిస్తే కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. దివ్యాంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత ఎలక్ట్రిక్ వాహనాలను అందించనున్నట్లు పేర్కొన్నారు.

వ్యవసాయ రంగంలో రైతులు పంట మార్పిడి పద్ధతులను అనుసరించాలని, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలని మంత్రి సూచించారు. ఇది రైతులకు లాభదాయకంగా ఉండటంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుందని వివరించారు.

గ్రామ సభల ద్వారా స్థానిక సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, వాటి గురించి ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని మంత్రి పిలుపునిచ్చారు.

ప్రజల ఆరోగ్యం కోసం శుభ్రత అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల కాలుష్యం పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాలనీల్లో కమిటీలు ఏర్పాటు చేసి వారానికి ఒకరోజు శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ యాప్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేస్తే అధికారులు వెంటనే స్పందిస్తున్నారని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ,

ప్రజల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని తెలిపారు. గ్రామ స్థాయిలోనే వైద్య, క్రీడా వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తూ ఆసుపత్రి నిర్మాణం, స్టేడియం అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు.గ్రామాల్లో చిన్నపాటి సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు మున్సిపల్ కోర్టు ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామాన్ని గంజాయి వంటి వ్యసనాల నుండి రక్షించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ప్రజల భద్రత కోసం ప్రభుత్వం బీమా పథకాలు అమలు చేస్తూ, ప్రమాదాల్లో మరణించిన వారికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి గృహం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామ అభివృద్ధి కోసం ప్రజలంతా ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఈ సందర్భంగా రాబోయే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై వివరించారు. ఏప్రిల్ 6 నుండి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా వారాల వారీగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆరోగ్య వారం, రోడ్డు భద్రత వారం, సంక్షేమ వారం, పిల్లల సంరక్షణ వారం, వ్యవసాయ వారం, విద్యా వారం, యువజన--క్రీడల వారం, పర్యావరణ వారం వంటి కార్యక్రమాలను గ్రామస్థాయిలో నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.

గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామసభల ద్వారా తెలియజేస్తే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామి రెడ్డి, అయినవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న గౌడ్, కొడగాని రాజేష్ ఖన్నా, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, మరుపట్ల అరుణ సాయి,ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.







జాతీయ దిన పత్రిక

తరంగాలు

# వైభవంగా హనుమాన్ శోభయాత్ర













• హనుమాన్ పంచలోహ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం

**• అంజన్న నామస్మరణతో పాటు శ్రీరామనామ నామస్మరణతో మారుమోగిన ఇల్లంద గ్రామం**

వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 2,తరంగాలు : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా అంజన్న శోభయాత్ర నిర్వహించారు.ఇల్లంద గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద హనుమాన్ పంచలోహ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి శోభాయాత్ర అత్యంత వైభవంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు హాజరై ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభ యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథంలో గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగించారు.ఈ సందర్భంగా భజనలు, మేళతాళాలు, డీజే పాటలతో శోభాయాత్ర కన్నుల పండువగా కొనసాగింది. అంజన్న నామస్మరణతో పాటు శ్రీరామనామ నామస్మరణతో గ్రామ పురవీధులు దద్దరిల్లాయి. యువకులు కాషాయ కండువాలు ధరించి వీధుల గుండా కాషాయ జెండాలను ఎగురవేశారు.మహిళలు, యువకులు, పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై హనుమాన్ నినాదాలతో పురవీధులలో భక్తి శ్రద్ధలతో శోభయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో అంజన్నకు స్వాగతం పలికి కొబ్బరికాయలు కొట్టి స్వామి దర్శించుకున్నారు.జై హనుమాన్, జై శ్రీరామ్ నినాదాలతో ఇల్లంద గ్రామం మారుమోగింది.శోభయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, పర్యవేక్షించిన వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు కు శ్రీ చత్రపతి శివాజీ యూత్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ శోభయాత్రలో పి.ఏ.సి.ఎస్ మాజీ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,సర్పంచ్ బేతి సాంబయ్య,కాంగ్రెస్ నాయకులు ఎద్దు సత్యనారాయణ ,పోశాల వెంకన్న గౌడ్ ,బీజేపీ నాయకులు అడుప రాజు, శ్రీ ఛత్రపతి యూత్ సభ్యులు సంపత్ జోగుల,బేతి ప్రసన్న,రాము,అనిల్,రాజు,శివ,మహంత్, వెంకట రమణ,సాయి,అభి,శ్రవణ్,నాగరాజు,బిట్టు, విష్ణు ,నిఖిల్,రతన్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ. 1లక్ష విరాళం

• ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

• పెద్దమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్ రావు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి, ఏప్రిల్ 2,తరంగాలు :**పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి రూ. 1లక్ష విరాళం అందజేశారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో స్థానిక ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిలుగా మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,ముదిరాజ్ కులస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఇటీవల ఇచ్చిన హామీ ప్రకారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఒక లక్ష రూపాయలు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ కుటుంబానికి పరుపాటి పరామర్శ

• వంగళ యాకమ్మా చిత్రపటానికి నివాళులర్పించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి, ఏప్రిల్ 2,తరంగాలు : వంగళ యాకమ్మా చిత్రపటానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నివాళులర్పించారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామంలో మాజీ జడ్పీటీసీ వంగళ యాకమ్మా ఇటీవల గుండె పోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, చిట్యాల వెంకన్న, లేవుడ్యా నరేష్, గజావెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు లక్ష్మన్, ఐత జంపి, శివ కుమార్లి మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.